Estd. 1930.
8 పేజీలు అణా:

"Zamin Ryot", Nellore.
A National Kisan Weekly.

R. No. M. 3152.

# జమీన్ రైతు

సంపుటం 13
సంచిక 27

శుక్రవారము : నెల్లూరు : 3-7-42

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

# యుద్ధపురాణం

## ఈజిప్టు రంగం

గతవారంలో లిబియా రంగంలో మనవారి ముఖ్య రేవుపట్నం, అభేద్య దుర్గమైన టోబ్రూక్ శత్రు హస్తగతమైందనీ, శత్రుసేనాని త్వరత్వరగా ఈజిప్టు యుద్ధానికి వేగిరపడవచ్చునని వూహించినట్లే ఈవారంలో శత్రుసైన్యం ఈజిప్టు సరిహద్దురక్షణలు ఛేదించి, హాల్ఫయా, సోలం, మెర్సామాత్రూ, దుర్గాలనుదాటి ఈజిప్టు సరిహద్దుకు తూర్పున 180 మైళ్లు ముందుకు వచ్చాడు. అంటే మనవారి అలెగ్జాండ్రియా రేవుపట్టణానికి 80 మైళ్ల పడమర ఎల్ డాబావరకు కోస్తా ప్రక్కన్నే తోసుకవచ్చాడన్నమాట. ఆలస్యమైతే మిత్రమండలిబలం హెచ్చుతుందన్న వూహతో జర్మన్ సేనాని రోమెల్ అపార్నికం సైన్యవిమానంతో, టాంకుదళాలతో పరుగెత్తుతున్నాడు. మనవారు మెర్సామాత్రూవద్ద ప్రతిఘటిస్తారనుకున్నాం గాని కారణాంతరాలవల్ల అది జరగలేదు.

అలెగ్జాండ్రియా త్వరగా రేవుపట్నం పట్టుకుందామనే వూహతో రోమెల్, సైన్యాన్ని నడుపుతున్నట్టున్నది. అలెగ్జాండ్రియా యన్నది సామాన్యమైనది కాదు. మధ్యధరాసముద్రంలో మనవారి నౌకాదళం ముప్పాతిక భాగం యిక్కడే వుంది. సిరియా, పాలస్తీనాలనుండి మన సైన్యం రప్పించబడింది. అమెరికా, న్యూజిలేండు, భారత సైన్యాలు యిక్కడ సమృద్ధిగావున్నవి. ప్రాంతీయాధిపతం గల దక్షిణాఫ్రికా సేన ఎప్పుడు కావాలంటే అప్పుడు దూకడానికి సిద్ధం అన్నారు. మధ్య ప్రాచ్యంలోని, భారతదేశంలోని సేనా, యుద్ధపరికరాలు - అందుబాటులో వున్నవి. బ్రిటన్‌నుండి గాని, అమెరికానుంచిగాని తూర్పు దారిన తరలివచ్చే రహదారి మార్గితంగా ఉన్నది. కావున అలెగ్జాండ్రియావద్ద తీవ్రపోరాటం సాగగద్దు. ఇది కడిపోవడమంటే అంత సులభమైన మాటకాదు. కాని ఇది పడిపోయిందంటే మాత్రం బ్రిటన్‌కు పెద్దదెబ్బ. మధ్యధరాసముద్రంలో యిటలీ సప్లయిలు రోమెల్‌కు చేరకుండా అడ్డపెడుతున్న మాల్టా, టోబ్రూక్ పతనంతో నిష్ప్రయోజనమై పోయింది. అనంతకోటి శత్రుబాంబుల ధాటికి లొంగకుండా యింతకాలం శత్రువుకు అంగిట్లో ముల్లుమాదిరిగా బాధాకరంగా వున్నదంటే మాల్టా మనవారికెంత ఉపకరించిందో, దాని ప్రాధాన్యత మనకు అర్థమౌతుంది.

తూర్పున అలెగ్జాండ్రియా నుండి మాల్టాకు సప్లయిలు రావలసియుండెను. టోబ్రూక్ శత్రుహస్తగతమైనందున ఇటు టోబ్రూక్, అటు క్రీటుల మధ్యలో రెండువందల మైళ్ల దారిలో శత్రుదళాల తప్పించుకొని సప్లయిలు మాల్టాకు అందచేయడం కష్టసాధ్యం. కావున యిక మాల్టా ప్రయోజనం పోయినట్లే. అలెగ్జాండ్రియా కూడా పోయిందంటే మధ్యధరాసముద్రంలో మిత్రమండలి ఆధిక్యత పోవడమే గాక మధ్యప్రాచ్యంమీదకు మంచి అవకాశం శత్రువుకు ఏర్పడుతుంది. కాన ఇప్పుడి బలగం, సాధనాలుగల మిత్రమండలి దీన్ని ఏమాత్రం సాగనివ్వదు.

ఈసమయంలోనే ఈజిప్టు ప్రధాని నహాస్ పాషా ప్రకటన ఆశ్చర్యంగావుంది. పూర్వం టర్కీ పాదాలక్రింద నలుగుతున్నా, ఈనాడు బ్రిటిషు పర్యవేక్షణక్రింద కాస్తో కూస్తో స్వాతంత్రాన్ని అనుభవిస్తున్న దేశం ఈజిప్టు. హాలిదేశంలో యుద్ధం జరుగుతున్నప్పుడు ఆరాజ్య ప్రధాని "మేము ఈయుద్ధంలో తటస్థంగా వుంటాము" అనడం ఈజిప్టు, బ్రిటన్ సంధిమాత్రాలకు వ్యతిరేకం గాకపోయినా, నైతికంగా మిత్రమండలికి దెబ్బ. పతిత భారత దేశ స్వాతంత్ర్యవిషయమట్లుంచి, ఈజిప్టుచేతనన్నా "మనోవాక్కాయకర్మల మీతో యుద్ధంలో కలిసివుంటాము" నే మాట అనిపించకపోవడం బ్రిటిష్ రాజనీతికి లోపంగా వుంది. పోనీ ఈజిప్టు తటస్థంగా వున్నందున యుద్ధంలోటు ఏమీ వుండదు కూడాలేండి. ఈదిక్కున రోమెల్ సేనాని ఒకవేళ పాడిచొరలిచినా, ఆప్రక్క ఖర్కోవు రంగంనుండి, కాకసస్, ఇరాన్, ఇరాక్‌లద్వారా జర్మన్ కత్తెరవ్యూహం సాగినప్పుడుగదా భయపడాలె. అట్టిదికను చూపుమేరలో లేదు.

## రష్యాయుద్ధం

ఖర్కోవునుండి రాస్టావ్‌ను పట్టుకోవలెనని కదలిన జర్మన్ సైన్యం ఖర్కోవుకు ఆగ్నేయంగా 65 మైళ్లలో వుండే కుప్యాన్స్క అనే పట్టణాన్ని చేరవచ్చు. రష్యన్ సేనలు ఖాళీచేసినవి. జర్మన్ అపూర్వమైన టాంకులను దెబ్బ తీకరయుద్ధం సాగిస్తున్నా రష్యాసేనల ప్రతిఘటన అనన్యంగా వుంది.

సెబాస్టపోలు:- వారంక్రిందటనే పడిపోతుందనుకున్న సెబాస్టపోలు యింకా తీవ్రంగా ప్రతిఘటిస్తూ నిల్చివున్నదంటే ఆశ్చర్యం. వేనకువేలు జర్మన్ విమానాలు బాంబులవర్షం నిరంతరం కురిపిస్తున్నవి. పట్టణమంతా నేలమట్టమైంది. కాని కోటలు మాత్రం అభేద్యంగా నిలబడియున్నవి. నిమిషనిమిషమూ యుద్ధ తీవ్రత హెచ్చుతూనే వున్నది. ఉపద్రవం సమీపిస్తూనే ఉన్నది. కాని రష్యాకూడా అచంచలంగా పోరుతూనేవున్నది. సెబాస్టపోల్ పతనమైనచో నల్లసముద్రంకుండా జర్మన్ సైన్యాన్ని కకేషియామీదకు నడపవచ్చునని వూహ.

## చైనా:

జపాను అనుకున్నట్టు కాంటన్, హాంకో ముఖ్యరైల్వే ఇంకా జపానుపూర్తిగా పట్టుకోలేదు. చెకియాంగ్, కియాంగ్సీ రాష్ట్రాలకు కలిపే రైల్వే స్టేషన్లుకొన్ని తిరుగా చైనావారు పట్టుకున్నారు. చైనీయులు బాంబులకు జంకరు. కొండలులోయలు మరొకవి దాంట్లో కూర్చుంటారు. తిండి, గుడ్డ, ఇతర్లమీద ఆధారపడరు. స్వామేస్వయంగా చేసుకుంటారు. జపాన్ ఆక్రమించుకొన్న ప్రాంతాల్లో అంతా గొరిల్లాయుద్ధంతో ధ్వంసంచేస్తుంటారు. అందువల్ల జపాన్ వీరితో పోరాడలేకుండావుంది.

ఎట్లాయితేనేం జపానుకు సమీపంగావుండే చైనా భాగాన్ని జపాను ఆక్రమించుకొన్నది వరాయి విమానాశ్రయ భయంలేకుండా.

★

చర్చిల్ మంత్రి అమెరికా అధ్యక్షునితో మాట్లాడి వచ్చినాడు. వివరాలు రహస్యం. కాని రెండోరంగం, సరఫరా నావలు, ఇండియా విషయం, ఇవి మాట్లాడివుంటారని వూహ—

అమెరికా నౌకాదళం పసిఫిక్కులో ఏదో ఒక ప్రదేశానికి చేరిందని ఒక్కమాటన్నాడు చర్చిలు. కావున ఈదళం చైనానుండి జపాన్ దృష్టిని మరల్చడానికి, రష్యాకు రెండో తూర్పురంగ వాంఛను కలగనీకుండా చేయడానికి, శత్రువే జయించడానికి ఉపకరిస్తుంది.

*

మొత్తంమీద ఈవారయుద్ధఫలితాలలెక్కలు తేలిస్తే శత్రుసేన ఈజిప్టు కోస్తాలో 180 మైళ్లు ముందుకు సాగిందనీ, ఖర్కోవు రంగంలో 65 మైళ్లు తూర్పుకు నడిచిందనీ, చైనాలో జపాన్ వుధృతం కొంతతగ్గిందనీ, అక్షరాజ్యాలములొక్కపెట్టడానికి చర్చిల్ మంత్రి, అమెరికా అధ్యక్షునితో మాట్లాడి వచ్చాడుగాన ఎక్కడనో ద్వితీయరంగం పొడుచుక వస్తుందనీ వూహించవచ్చు. మరొకవిశేషం. మనవారివి వెయ్యి విమానాలు జర్మన్ ప్రధాన రేవుపట్నంమీద బాంబులు కురిపించి హిట్లరు తిక్కవదలించి వచ్చినవి తెలుసా!

ఇవీ ఈవారం యుద్ధ లాభనష్టాలు—

•

ఈజిప్టుయుద్ధం అలెగ్జాండ్రియాకు 70 మైళ్లు పడమర ఎల్ అల్ అమీన్‌వద్ద తీవ్రంగా జరుగుతున్నది.

•

సెబాస్టపోల్ పడిపోయిందని జర్మన్ ప్రకటిస్తున్నది. ఈవార్తను మనవారు ధృవపరచలేదు.

కాని సెబాస్టపోలు ముట్టుముట్టబడిందనీ, నౌకాశ్రయం నౌకాదళానికి ఉపయోగపడకుండా పోయిందనీ నేటివార్త.



బ్రిటనులో నవనాగరికతకు లోబడియుండిన యువతులందరూ రైతుబిడ్డ లైపోయారు. చూడండి: పొలములో మట్టితోటారు నడిపే ఆ యువతిసొంపు!

వి. వి. నాయుడు & సన్సు — బ్రాంచి: ట్రంకురోడ్డులో

బుక్ సెల్లెర్సు, నెల్లూరు.

మా పుస్తకాలయపుబ్రాంచిని, ట్రంకురోడ్డులో చతుర్వేదుల బిల్డింగులో స్థాపించినాము. మీకు కావలసిన అన్ని పుస్తకాలు మావద్ద దొరకును.

వి. వి. నాయుడు & సన్సు.

